## భావ కవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు 41వ వర్ధంతి సభ

**బాపట్ల, జూన్ 30 (నవభూమి):** భావ కవితా పితామహుడిగా పేరుగాంచిన ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు 41వ వర్ధంతి సభ బాపట్లలోని సాహితీ భారతి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సభకు సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు."ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అన్న దేశభక్తి గీతంతో ఎన్నో హృదయాలను తాకిన సుబ్బారావు, గుంటూరు జిల్లా గార్లపాడు గ్రామంలో జన్మించి, బాపట్లలో నివసించారని ఆయన గుర్తు చేశారు. బాపట్లకు ఆయన్నిలాంటి మహాకవి నివాసం గర్వకారణమని ఆయన ప్రశంసించారు.సాహితీ భారతి ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ "తృణకంకణము", "కష్ట కమల", "ఆంధ్రావళి", "స్నేహలతా దేవి" వంటి ఖండకావ్యాలతో సుబ్బారావు సామాజిక రుగ్మతలపై పోరాటం సాగించారని చెప్పారు.కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవానంతర కాలంలో భావ కవిత్వం అభివృద్ధి చెందిందని, అలాంటి భావ కవిత్వాన్ని తెలుగులో పరిచయం చేసిన గొప్ప కవి రాయప్రోలు సుబ్బారావు అని పేర్కొన్నారు.సభలో సభ్యుడు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ ఆయన రచనలలో దేశభక్తి, జాతీయవాదం, సహజత్వం వంటి భావాలు స్పష్టంగా వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అనంతరం కవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎం. జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కాళీదాసు పాల్గొన్నారు.



## వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా పి సంజీవ్ కుమార్





**దెందులూరు జూన్ 30 నవభూమి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎంపికైన పి సంజీవ్ కుమార్ అన్నారు.వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించినందుకు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బాయి చౌదరి,రాష్ట్ర మాజీ హెూం శాఖ మాత్యులు గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ తానేటి వనితను సత్కరించి కృతజ్ఞతలు తెలుపుతున్న రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి జీవన్ కుమార్

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కామిరెడ్డి నాని అప్పన్న ప్రసాద్, తేరా ఆనంద్, జానంపేట బాబు











**దెందులూరు జూన్ 30 నవభూమి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పనిచేస్తూ కూటమి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నాలుగు మండలాల నూతన అధ్యక్షులు పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ప్రజా వ్యతిరేక విధానాలపై శాంతియుతంగా ప్రజల పక్షాన నిరసన పోరాటం చేయాలని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.దెందులూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన లిఏలూరు రూరల్ మండల అధ్యక్షులు తేరా ఆనంద్,లి లిదెందులూరు మండల అధ్యక్షులుగా కామిరెడ్డి నానీ, లిపెదపాడు మండల అధ్యక్షులు అప్పన ప్రసాద్ లిపెదవేగి మండల అధ్యక్షులు జానంపేట బాబు నువ్వు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా దెందులూరు మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి వారి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ కలుపుకొని పార్టీని అభివృద్ధి పథం లో ముందుకు నడిపించాలని కోరుకుంటున్నానని మాజీ ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి కోరారు ఈ సందర్భంగా దెందులూరు జడ్పిటిసి లీల నవకాంతం గంగరాజు, వైసీ పీ సీనియర్ నాయకులు పోకల రాంబాబు,పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు వారికి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

## పెదవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయవద్దు

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

**దెందులూరు జూన్ 30 నవభూమి:** దెందులూరు నియోజకవర్గం పెదవేగి లో ఉన్న ఏపీ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ని ప్రవేటికరణ చెయ్యాలన్న ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. అదేవిధంగా ఏలూరు జిల్లాలో కోకో రైతులు సరైన ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులకు మద్దతు ధర అందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రైతులు యొక్క ఇబ్బందులను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించిన అబ్బయ్య చౌదరి. ఆయన వెంట దెందులూరు వైసీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయబాబు, మరియు వైసీపీ నేతలు పళ్లెం ప్రసాద్ తదితరులు ఉన్నారు






### ప్రతి ఉద్యోగికి

# పదవీ విరమణ తప్పనిసరి

- సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది
- అన్ని రంగాల కంటే అత్యుత్తమైనది ఉపాధ్యాయ

**అనంతపురం జూన్ 30 నవభూమి** ప్రతి ఉద్యోగికి జీవితం లో పదవీ విరమణ తప్పనిసరి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జి సూర్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమానికి సోమవారం మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో ప్రతి ఉద్యోగికి 60 ఏళ్ల తర్వాత పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. అన్ని రంగాల కంటే అత్యుత్తమైన వృత్తి లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధానమైనదన్నారు. సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తే రంగంలో నైనా రాణించవచ్చని పేర్కొన్నారు. పట్టుదల లక్ష్యం కృషి ఉంటే ఏదైనా సాధ్యమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు. నేటి సమాజంలో మనుషుల మధ్య ఉన్న ఆప్యాయతలు మమకారాలు పూర్తిగా తగ్గిపోయాయని వాటిని నిర్మూలనకు ఉపాధ్యాయులు తగిన పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నీతి కథలు ,పురాతనమైన కథల్లో భాగవతం రామాయణం,భారతం , పెద్ద బాలశిక్ష వంటి వాటిలో ఉన్న నీతి కథల సారాంశాలను విద్యార్థులకు బోధించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచడమే కాకుండా వారి జీవిత నడవడిక ,ప్రవర్తన , మాట తీరులో చాల మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈరోజు పదవి విరమణ పొందిన సూర్యనారాయణ జీవితం లో సుమారు 42 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ వృత్తిలో గడిపారని ఆయన విద్యార్థులకు చేసిన సేవ ఎనలేనిదని అన్నారు. సూర్యనారాయణ ఉపాధ్యాయ వృత్తిలో విజయం సాధించడానికి ముఖ్య కారణం ఆయన సతీమణి పద్మావతి కృషి తోనే సాధ్యమైందని అందుకు ఆ కుటుంబానికి ప్రత్యేక అభిందనలు తెలిపారు. సూర్యనారాయణ జీవితంలో ఎంతో ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో ఆనంద జీవితం గడపాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి తెలిపారు. అనంతరం సూర్యనారాయణ ఆయన సతీమణి పద్మావతి వారి పిల్లలు మౌనిక అశ్విని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక శాలువాతో సన్మానించారు.అనంతరం మారాల





గ్రామంలో ఇటీవల మృతి చెందిన హరి ప్రసాద్ భార్య అరుణాదేవి కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. మారాల లో నారాయణప్ప కుమారుడు భాస్కర్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకుడు చెన్నప్ప అనారోగ్యానికి గురై మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్క పట్నం మండల కన్వీనర్ మల్లి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అప్ప స్వామి నాయుడు గంగాధర్ నారాయణస్వామి స్కూల్ కమిటీ చైర్మన్ రాధమ్మ, రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మణ్ ఎంఈఓ గోపాల్ నాయక్ , లక్ష్మీనారాయణ ,హుస్సేన్ , తిప్పయ్య ,దోన తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

### సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన

# పిజిఆర్‌కు 660 అర్జీలు

**అనంతపురము, జూన్ 30 నవభూమి** పీజీఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చి అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, డి ఆర్ ఓ.మాలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సమస్యల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పీజీ ఆర్ ఎస్ కి సంబంధించిన సీఎంఓ, డిప్యూటీ సీఎంఓ, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నుండి వచ్చిన అర్జీల పెండింగ్ అంశాలపై ముందుగా అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్లకుండా అర్జీలను సకాలంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీదారుల సంతృప్త స్థాయి మేరకు పరిష్కరించాలని, పరిష్కారానికి అవకాశం లేని పక్షంలో అర్జీదారులకు స్పష్టమైన ఎండార్స్మెంట్ ద్వారా తెలపాలని, ఐవిఆర్ఎస్ ద్వారా అర్జీదారుల ఫీడ్బ్యాక్ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షిస్తుందని, ప్రజల సంతృప్త స్థాయి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ప్రాంతంలో త్రాగు నీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని చేయాలి. సచివాలయ సిబ్బందికి సంబంధించి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ కేంద్ర ల వద్ద త్రాగునీరు, మెడికల్ క్యాంపు, మహిళలకు ఇబ్బందులు ఉంటే వసతులు కల్పించాలని,కౌన్సిలింగ్ నిర్వహణ లో ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్





దృష్టి కి తీసుకురావాలని వారికి సపోర్ట్ గా గ్రీవెన్స్ కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే కౌన్సిలింగ్ కేంద్రాన్ని యం పి డి లు పర్యవేక్షించి ఎక్సెల్ షీట్ నందు పంపాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి రోజు ఒక కోర్టు కేసు ను పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాధాన్యతగా కంటెంప్ట్ కేసులకు హాజరు కావాలి. జులై మాసానికి సంబందించి అందరూ ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ , రేషన్ పంపిణీ పర్యవేక్షించాలని, తాసిల్దార్లు, సివిల్ సప్లై అధికారులు తదితర సంబంధిత అధికారులు పాల్గొనాలని సూచించారు. జూలై, ఆగస్ట్ నెలల్లో పదోన్నతులు పొందే, లేదా ఖాళీల భర్తీకి సంబంధించి పూర్తి ఫైల్స్ ను జిల్లా కలెక్టర్ సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాలం వచ్చేసింది...

# ఆరోగ్య జాగ్రత్తలే కీలకం!

**ఒంగోలు, జూన్ 30 (నవభూమి)** వర్షాకాలం ప్రారంభమవడంతో ప్రజలు ఆరోగ్యంపై మరింత జాగ్రత్తలు పాటించాల్సిన సమయం వచ్చిందని వైద్య నిపుణులు కట్టా సాయి తేజ అన్నారు. ఈ కాలంలో ప్రధానంగా దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు, అలాగే నీటి ద్వారా వ్యాపించే హాజా, టైఫాయిడ్ వంటి అంటువ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.వర్షాల సమయంలో అపరిశుభ్రత కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో అవసరం. రోజూ చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఆహారాన్ని మరిచి మూతపెట్టి ఉంచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.వర్షపు నీరు కలుషితమయ్యే అవకాశం ఎక్కువగా ఉండటంతో, తాగేందుకు కచ్చితంగా శుద్ధి చేసిన నీటిని మాత్రమే ఉపయోగించాలి. వీలైతే నీటిని కాచి తాగడం ఉత్తమమని అంటున్నారుదోమలపై ప్రత్యేక కట్టడి అవసరంలి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాపిస్తాయనడంతో, ఇంట్లో మరియు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమతెరలు వాడటం, దోమల నివారణ స్ప్రేలు, కాయిల్లు వాడటం వంటి చర్యలు తీసుకోవాలి.ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి వర్షాకాలంలో వీధి ఆహారానికి దూరంగా ఉండడం ఉత్తమం. పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి మాత్రమే వాడాలి. వేడి వేడి ఆహారం తీసుకోవడం, సుగమమైన, తేలికపాటి ఆహారం తీసుకోవడం శ్రేయస్కరం.రోగనిరోధక శక్తికి ప్రాధాన్యత ఈ కాలంలో శారీరక దారుఢ్యం అవసరం. ఆరోగ్యకరమైన ఆహారం, యోగాసనాలు లేదా వ్యాయామం, తగినంత నిద్ర ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి.అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలి:వర్షాభావ ప్రభావిత ప్రాంతాల్లో నివసించేవారు కొన్ని రోజులకు సరిపడా ఆహారం, మంచినీరు, ఔషధాలు, టార్చ్ వంటి నిత్యావసర వస్తువులను సిద్ధంగా ఉంచుకోవాలి.మరో ముఖ్యమైన హెచ్చరిక వర్షంలో తడిసిన విద్యుత్ తీగల్ని తాకకూడదు. విద్యుత్ షాక్ ప్రమాదం పొంచి ఉంది. అలాగే, వర్షం ఎక్కువగా ఉన్నప్పుడు ప్రయాణాలు అవసరమైతేనే చేయాలన సాయి తేజ అన్నారు.



## దెందులూరు బ్యాంక్ కార్యదర్శి తిరుమల రామకృష్ణకు ఘనసన్మానం



**దెందులూరు జూన్ 30 నవభూమి:** దెందులూరు సహకార సంఘం బ్యాంకు అభివృద్ధి సంక్షేమానికి నీతి నిజాయితీలతో అంకితభావంతో 35 సంవత్సరాల పాటు బాధ్యతగా విధులు నిర్వహించి రిటైర్డ్ అవుతున్న బత్తిన తిరుమల రామకృష్ణ సేవలు ప్రజలు రైతులు మరువలేరని తెలుగుదేశం పార్టీ దెందులూరు క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, సంపంగి వేణుగోపాల తిలక్ అన్నారు. సోమవారం దెందులూరు సహకార సంఘం బ్యాంక్ కార్యాలయంలో బ్యాంకు కార్యదర్శిగా సీఈవోగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న తిరుమల రామకృష్ణను జిల్లా సహకార సంఘం బ్యాంకు ఏలూరు బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు దెందులూరు బ్యాంకు పర్సనల్ ఇంచార్జ్ రెడ్డి కిరణ్ కుమార్ లు. మాజీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొడాలి వాసు కొలుసు గణపతి, మండలంలోని అన్ని సహకార సంఘం బ్యాంకు కార్యదర్శుల ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ చేస్తున్న తిరుమల రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధికారులు భాను ప్రకాష్ సూపర్వైజర్ పణీ రాజు , క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి ,ఇప్పిలి వెంకటేశ్వరరావు, సంపంగి వేణుగోపాల్ తిలక్ షా

## మసీదుపాడులో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను అందజేత

### సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము అందజేశారు





**దెందులూరు జూన్ 30 నవభూమి:** గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థులకు లావుబియ్యంతో భోజనం పెడితే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనం పెట్టడంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు ద్వారా విద్యార్థులకు బ్యాగు నోట్ పుస్తకాలు షూలు దుస్తులను అందిస్తూ మంచి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలుగుదేశం పార్టీ యువ నేత గోపన్నపాలెం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము అన్నారు. సోమవారం దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని మసీదుపాడు ఎంపీపీ స్కూల్లో హెచ్ఎం ఏవీఎస్ రాజు, స్థానిక టిడిపి నాయకులు తెలుగు యువత నాయకులు బొర్రా సాయి చందు, బెజవాడ కిరణ్, కోరపాటి రవికుమార్ ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వం అందించిన యూనిఫామ్ నోటు పుస్తకాలు బ్యాగులను విద్యార్థులకు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహకారంతో నియోజవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయనతోపాటు దెందులూరు మండలాన్ని గోపన్నపాలెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమస్యల పరిష్కారానికి అనునిత్యం ప్రజలతో మమేకమై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని రాము అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కైలా గాబ్రియేలు, వట్టిపల్లి నందియా, సురేష్ బసవయ్య, జనసేన నాయకులు చమ్మలమూడి సుధీర్ ఋషి కుమార్ స్థానిక నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## తల సేమియా వ్యాధిగ్రస్తులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని అభయం

**దెందులూరు జూన్ 30 నవభూమి:** దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన పేద కుటుంబం అయిన ముప్పిడి నువిక్ష రక్తహీనతతో తల సేమియా వ్యాధితో బాధపడుతుంది. దీంతో కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చిన్నారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కసుకుర్తి రామకృష్ణ, టిడిపి యువ నేత ఇనుముల హరికృష్ణ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను దెందులూరు క్యాంప్ కార్యాలయంలో బాధిత రావు ముప్పిడి నువ్విక్ష ను తీసుకుని వెళ్లి ఎమ్మెల్యేను కలిశారు. రక్తహీనత వల్ల ఆయాసం అలసట నీరసం తగినంత రక్తం లేకపోవడం వల్ల తల సేమియా వ్యాధితో బాధపడుతుందని చెప్పడంతో స్పందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెంటనే అవసరమైన వైద్య సేవల కోసం ఆసుపత్రికి సిఫార్సు లెటర్ ను అందించడంతో పాటు పార్టీ నాయకులను దగ్గరుండి ఆసుపత్రికి వెళ్లేలా వైద్య సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. దీంతో ఆ కుటుంబం దెందులూరు గౌరవ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు



# నేడు తూర్పున సీఎం పర్యటన



**రాజమహేంద్రవరం, జూన్ 30నవభూమిబ్యూరో:** సీఎం చంద్రబాబు మంగళవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.30 గంటలకు కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి కారులో 10.45 గంటలకు మలకపల్లి చేరుకుంటారు. లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేస్తారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో పాల్గొన్ని పీ-4 పథకం కింద నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకునే వారితో ముఖాముఖి సంభాషిస్తారు. అనంతరం కాపవరంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. కాపవరం నుంచి 3.30 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 3.40 గంటలకు బయలుదేరి చిత్తూరు పర్యటన నిమిత్తం బెంగళూరు వెళతారు. ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

## త్వరితగతినగా భూసేకరణ పనులు పూర్తిచేసి నివేశన స్థలాలు అందజేస్తాం

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



**మణికేశ్వరం, జూన్ 30 (నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామస్తులు సోమవారం విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయం చిలకలూరిపేటలో కలిశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలలో ఒకటైన తమ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తో మాట్లాడి, భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత కరిముల్లా, గ్రామస్తులు ఉన్నారు.

## దెందులూరు బాలసదనంలో చిన్నారులకు వైద్య పరీక్షలు



**దెందులూరుజూన్,30 నవభూమి** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని వారి ఆదేశములు మేరకు ఏలూరు జిల్లా దెందులూరు నందు జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో గల బాల సదనం నందు ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం నందు గల వైద్య సిబ్బంది బాల సదనం నందు గల 14 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ప్రోగ్రాం అధికారి డా. కె. నరేంద్ర కృష్ణ సోమవారం తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య సంరక్షణ గురించి సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తిన యెడల ఏలూరు జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం కి తీసుకురాల్సిందిగా తెలిపారు.కార్యక్రమంలో బాలసదనం సూపర్డెంట్ బేబీ సరోజినీ,పి.అమర్ కోటేశ్వర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధిష్టానంతో పుల్లలచెరువు నాయకులు

### వైఎస్ఆర్సిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పుల్లలచెరువు నాయకులు



**ఒంగోలు** ఒంగోలులో జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు . బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డినీ,ప్రకాశం జిల్లా చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ని, జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు నీ శాలువతో సన్మానించిన పుల్లల చెరువు మండల నాయకులు ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోర్లకుంట జానకీ రఘు , ప్రకాశం జిల్లా మానిటరింగ్ సెక్రటరీ దోమకాల వెంకటేశ్వర్లు , నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల కోటి రెడ్డీ , ఉమ్మడివరం కోటి రెడ్డీ , బూచేపల్లి వేంకటేశ్వర్లు , ఆరేవుల యర్రగురవయ్య .

## మంటలతో తగలబడుతున్న డంపింగ్ యార్డును పరిశీలించిన మునిసిపల్ కమిషనర్

**బాపట్ల - నవభూమి :** ఆదివారం రాత్రి నుండి మంటలతో తగలబడుతున్న జమ్మలపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డును సోమవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు.మంటలను ఆర్పడానికి తీసుకున్న చర్యల గురించి ప్రజారోగ్య విభాగ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మోటార్ల ద్వారా మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నామని ఇప్పటికే మంటలు అదుపులోకి వచ్చాయని వారు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అవసరమైతే మరికొన్ని మోటార్లను తెప్పించుకొని సాధ్యమైనంత త్వరగా మంటలను ఆర్పాలని వారిని ఆదేశించారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. కరుణ,పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.



## తాడిపత్రిలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

- చంద్రబాబు నాయుడు నారా లోకేష్ డైరెక్షన్లో జెసి ప్రభాకర్ రెడ్డి నడుస్తున్నాడు
- మాజీ ఎమ్మెల్యేను తాడిపత్రికి రానివ్వకుండా అడ్డుకోవడం పద్ధతి కాదు
- పోలీసులు ఎందుకు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు





**అనంతపురం జూన్ 30 నవభూమి బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు దుర్మార్గమని అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో వైసిపి నేతలు అనంత వెంకట్రామ్ రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ లు కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ఎస్పీ జగదీష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ వైసిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నాం. తాడిపత్రి నియోజకవర్గంలో ఆ కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది.కేతిరెడ్డి పెద్దారెడ్డి ని తాడిపత్రి నియోజకవర్గంలోకి వెంటనే అనుమతించాలి.తాడిపత్రి లో నియంత పాలన జరుగుతోంది.మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పై ఆంక్షలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలి అన్నారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి లో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అరాచకాలు పెరిగి పోయాయని తాడిపత్రిలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు ఉంటే 174 నియోజవర్గాల్లో శాంతిభద్రతలకు ఎటువంటి అఘాతం కలగలేదని ఒక్క తాడిపత్రి నియోజకవర్గంలో మాత్రం లా అండ్ ఆర్డర్ సరిగా లేదని పోలీసు ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకుని లా అండ్ ఆర్డర్ ను రక్షించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని అలాంటప్పుడు కక్ష సాధింపులకు పాల్పడకుండా చూసే బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. తాడిపత్రిలో జెసి ప్రభాకర్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తోందన్నారు. తాడిపత్రిలో వైసిపి కార్యకర్త దుకాణాన్ని ధ్వంసం చేశారన్నారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అది తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు ధర్నాలు చేయడం సహజమని అలాంటప్పుడు ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దారెడ్డిని గత ఏడాది నుంచి తాడిపత్రిలో రానివ్వకుండా జెసి ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఇది ఎంతవరకు సమంజసమని అన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నియోజవర్గంలో కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తులు ఆ ప్రాంతాల్లో నిరసనలు, ధర్నాలు, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న అక్కడ పోటీ చేసిన అభ్యర్థి ఆ ప్రాంతంలో నిరసనలు చేస్తుంటే అడ్డుకోలేదని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా నియోజవర్గంలో కూడా ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తి తమ బాధ్యతలను నిర్వర్తిస్తుంటే అక్కడ వారు ఏమాత్రం అబ్జెక్షన్ చెప్పడంలేదని దేశంలో ఏ నియోజకవర్గంలోనూ తాడిపత్రిలో జరిగిన విధంగా ఎక్కడ జరగలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దల డైరెక్షన్లో తాడిపత్రిలో అరాచకాలు చేస్తున్న పట్టించుకోవడంలేదని జెసి ప్రభాకర్ రెడ్డికి ప్రభుత్వ నేతల అండదండలు ఉన్నాయి కాబట్టి ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తోందని అన్నారు. మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని రాష్ట్రం లో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టు కుటుంబాలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి ముందుంటాం

### జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్



**కూడేరు జూన్ 30 (నవభూమి):** జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ రోజు కూడేరు మండలంలో ఉన్నటువంటి కూడేరు జర్నలిస్ట్ పిల్లలకు ఉచితంగా నోట్ బుక్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబాలకు ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి జైభీమ్ రావ్ భారత్ పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న జర్నలిస్ట్ లకు ఈ ప్రభుత్వాలు గుర్తించడం లేదు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై వీర నాగరాజులు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి వేమన జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్






**బాపట్ల - నవభూమి :** పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అధికారులకు తెలిపారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి. జి. ఆర్. ఎస్. హాలులో డిఆర్ఓ అధ్యక్షతన జరిగింది. పి.జి.ఆర్.ఎస్. పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు. పోర్టల్ లో 50 అర్జీలను ఇంత వరకు సంబందిత అధికారులు చూసియుండలేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు. సంబందిత శాఖాధికారులకు నోటీసులు జారీచేయాలన్నారు.పరిష్కరించిన అర్జీల పై సమగ్రంగా ఆడిటింగ్ చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు లిఖితపూర్వకంగా అధికారులకు వినతిపత్రాలను అందించారు. మా సమస్యలు పరిష్కరించాలంటూ అభ్యర్థించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారు. గడువులోగా అర్జీలు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. పెండింగ్ లో లేకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పరిష్కరించిన తదుపరి వారికిచ్చే ధ్రువీకరణ పత్రం తెలుగులోనే ఉండాలన్నారు.అర్జీలకు సక్రమంగా సమాధానం ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఐదు సంవత్సరాల వయసు నిండిన ప్రతి పిల్లవాడిని పాఠశాలలో జెర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర గౌడ్ అధికారులకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల వివరాల మేరకు జిల్లాలో 3వేల 3వందల 71 మంది ఐదు సంవత్సరాల వయసు నిండిన పిల్లలు ఉన్నారని, వారికి సంబంధించి వారి తల్లిదండ్రుల పేర్లను ఫోన్ నెంబర్లను సేకరించినట్లు ఆయన తెలియజేశారు. జిల్లాలో ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బిసి,రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపీడీవోలు మరియు తహసిల్దార్లు సమన్వయంతో పని చేస్తూ ఈ పిల్లలందరినీ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకుగాను, వారి తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల గురించి, ప్రభుత్వం అందించే పథకాల గురించి వారికి అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అధికారులు 3371 మంది ఐదు సంవత్సరాల వయసు దాటిన పిల్లలు ఏ పాఠశాలలో చేరారో సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఆర్టిజిఎస్ లో భాగంగా జిల్లాలోని ప్రతి శాఖలో జరిగే కార్యకలాపాలను వెబ్సైట్లో నమోదు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర గౌడ్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ నూతన ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయిలో ప్రతి కార్యాలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాలను, ఆ శాఖ యొక్క ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించే పనులకు సంబంధించి తీసుకునే నిర్ణయాలు, ఉత్తర్వుల నకళ్ళను %ష్ట్రజూం://వజ్ఞ్ం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% నందు నమోదు చేయాలన్నారు. వారానికి ఒక లక్ష డాక్యుమెంట్లను ఈ వెబ్సైట్లో నమోదుకు లక్ష్యాలను నిర్దేశించారని తెలిపారు. డాక్యుమెంట్ల నమోదుపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, జిల్లాల నమోదులపై సమావేశాలు నిర్వహిస్తారని, అందుకు సంబంధించి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. పి.డి. శ్రీనివాసరావు రావు, సర్వ శిక్షఅభియాన్ అధికారి నాగిరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

### సమస్యలు విన్నవించుకున్న 49 మంది అర్జీదారులు



**బాపట్ల - నవభూమి:** చట్ట పరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులు వారి వివిధ సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలను విని, వారు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగ పరిష్కరించి, బాధితులకు న్యాయం చెయ్యాలని ఎస్పీ ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు.సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో 49 మంది ఫిర్యాది దారులు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మద్రిపాడు (నవభూమి)** మద్రిపాడు మండలం నందలి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘంలో సభ్యులుగా నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మిత్రులందరికీ పండుగ వాతావరణంలో పాఠశాలలన్నింటిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించుట జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్ జిల్లాఎఫ్ డబ్ల్యు ఎఫ్ నాయకులు నాయబ్ భాష మరియు సీనియర్ కార్యకర్తలు వెంకటయ్య ,సాంబశివారెడ్డి,టీసీ వెంగయ్య,మస్తాన్ భాష,తిరుపాలు,భాస్కర్ పాల్గొని విజయవంతంగా మొదటి రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు .



## ప్రజలకు ఉన్నత సేవలు అందిస్తే ఆ ఉద్యోగికి తగిన గుర్తింపు

- మంచి పేరుకు మారుపేరు అనంత చారి
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంతపురం జూన్ 30 నవభూమి** ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే ఆ ఉద్యోగికి ప్రత్యేక స్థానం లభిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఓడిచెరువు మండల తహశీల్దార్ అనంత ఆచారి కి సోమవారం పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారికి ప్రజల్లో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంత ఆచారి ఒక టైపిస్ట్ గా 1987 లో ఉద్యోగ జీవితం ప్రారంభించి సుమారు 39 ఏళ్లు రెవిన్యూ ఉద్యోగిగా పనిచేశారు. ఇంత కాలం సేవలు అందించారు అంటే అనంత ఆచారి సతీమణి అమృతవల్లి కృషితోనే సాధ్యమైందన్నారు. ఒక ఉద్యోగిగా టైపిస్ట్ గా ఉద్యోగాన్ని ప్రారంభించి జూనియర్ అసిస్టెంట్ , సీనియర్ అసిస్టెంట్ గా డిప్యూటీ తాసిల్దార్ గా రొద్దం, ఓడి చెరువు మండల తాసిల్దార్ గా ఉద్యోగ విధులు నిర్వర్తించి ఈరోజు పదవీ విరమణ చేశారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. అనంత ఆచారి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనంద జీవితం గడపాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. అనంతరం అనంత ఆచారి ఆయన సతీమణి అమృతవల్లిని శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, అంజినప్ప పీట్ల సుధాకర్ ,నిజాం, శివారెడ్డి, సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు , టీడీపీ ,బిజెపి ,జన సేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in


# టోల్ వసూళ్ల కేసులో కాకాణీని ప్రశ్నించనున్న పోలీసులు

**అమరావతి–నవభూమిబ్యూరో**
గత ప్రభుత్వ హయాంలో తన నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే మార్గంలో అనధికారంగా కాకాణి టోల్‌గేట్‌ను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. దీనిపై కాకాణీని విచారించనున్నారు.
సెంట్రల్ జైలులో పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ కీలకనేత మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని సోమవారం ముత్తుకూరు పోలీసులు కస్టడీ కి తీసుకున్నారు. కృష్ణపట్నం పోర్టు వద్ద కంటైనర్ క్యారియర్ నుంచి అనధికారంగా టోల్ వసూళ్ల కేసులో పోలీసులు ప్రశ్నించనున్నారు. దీంతో కాకాణిని జైలు నుంచి కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్‌కు తరలించి రెండు రోజుల పాటు విచారించనున్నారు. గతంలో మరో రెండు కేసుల్లో కాకాణిని అయిదు రోజులు పాటు పోలీసులు, సిట్ అధికారులు విచారించారు. అయితే విచారణకు కాకాణి సహకరించలేదు. ప్రస్తుతం రెండు రోజుల విచారణలో కాకాణి ఎంత వరకు సహకరిస్తారనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా అనధికార టోల్ గేట్ల ఏర్పాటు కేసులో కాకాణి ఏ1 ముద్దాయిగా ఉన్న విషయం తెలిసిందే.
అయితే గత ప్రభుత్వ హయాంలో కాకాణి తన నియోజకవర్గంలో కృష్ణపట్నం పోర్టుకు వెళ్లే మార్గంలో అనధికారంగా టోల్‌గేట్‌ను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.



## కర్లపాలెం నూతన తహసిల్దార్‌గా షాకీర్ పాషా



**బాపట్ల – నవభూమి :** కర్లపాలెం తహసీల్దార్‌గా షాకీర్ పాషా సోమవారం సాయంత్రము బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం పనిచేస్తున్న తహసిల్దార్ సుందరమ్మ పదవి విరమణ చేయగా నిజాంపట్నం నుంచి బదిలీపై షాకీర్ భాష కర్లపాలెం వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా పలువురి నాయకులు నూతన తహసీల్దార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భవిత స్కూల్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు




**బాపట్ల – నవభూమి :** కర్లపాలెం మండలంలో ఇందిరానగర్‌లో గల భవిత స్కూల్‌ని ఐఈ కో–ఆర్డినేటర్ ఏం.జోష్నా,మండల విద్యాశాఖ అధికారి–2 విజయశ్రీ సోమవారమ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల ప్రతిభను పరిశీలించారు.వారికి బోధించే విధానాన్ని వారిలో వచ్చిన మార్పులను వారు భవిత సెంటర్‌కి వచ్చినప్పుడు ఎలా ఉన్నారు,ఇప్పుడు ఎలా ఉన్నారు మొత్తం అడిగి తెలుసుకున్నారు.దీనిలో ఐఇఆర్పిలు నరాలశెట్టి లక్ష్మీ సన్న ప్రసన్న,చెన్ను బోయిన చందన,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.శైలజ,భవాని,ప్రసాద్ పాల్గొన్నారు.

## భవిత స్కూల్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు



**బాపట్ల – నవభూమి :** కర్లపాలెం మండలంలో ఇందిరానగర్‌లో గల భవిత స్కూల్‌ని ఐఈ కో–ఆర్డినేటర్ ఏం.జోష్నా,మండల విద్యాశాఖ అధికారి–2 విజయశ్రీ సోమవారమ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల ప్రతిభను పరిశీలించారు.వారికి బోధించే విధానాన్ని వారిలో వచ్చిన మార్పులను వారు భవిత సెంటర్‌కి వచ్చినప్పుడు ఎలా ఉన్నారు,ఇప్పుడు ఎలా ఉన్నారు మొత్తం అడిగి తెలుసుకున్నారు.దీనిలో ఐఇఆర్పిలు నరాలశెట్టి లక్ష్మీ సన్న ప్రసన్న,చెన్ను బోయిన చందన,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.శైలజ,భవాని,ప్రసాద్ పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని 4వ వార్డులో వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి,పరిశా రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ సాయి హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని ఏరియా హాస్పిటల్ రోడ్డులో కృష్ణ సాయి హాస్పిటల్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖకు అందించిన
# సేవలు చిరస్మరణీయమైనవి

◆ ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి




**బాపట్ల – నవభూమి:** సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను కొనియాడారు. జూన్ 30న సోమవారం పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందికి బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సతీసమేతంగా ఘనంగా సన్మానించారు. దుశ్యాలువ కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకుని ఉంటుందన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఇటువంటి సుదీర్ఘ సేవల వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉంటుందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. పోలీస్ కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది వివరములు:1. ఏఎస్ఐ 862, దొరపల్లి శామ్యూల్:1992 లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేషమైన సేవలు అందించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ లలో, సిఐడి విభాగంలో విధులు నిర్వహించారు. వీరి సర్వీస్ లో మొత్తం 11 రివార్డులు పొందినారు. పోలీస్ కానిస్టేబుల్ నుండి వివిధ పదోన్నతులు పొంది ప్రస్తుతం వేటపాలెం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు.2. ఏఆర్ఎస్ఐ 1226, గంగవరపు విల్సన్ ఇస్సాక్:1989 సంవత్సరంలో ఏఆర్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. 36 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించినారు. ఒంగోలు, గుంటూరు, బాపట్ల లలోని ఏఆర్ విభాగాలలో విధులు నిర్వహించారు. ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ఎస్ఐ వరకు వివిధ పదోన్నతులు పొందినారు. వీరి సర్వీస్ లో మొత్తం 4 రివార్డులు పొందినారు. ప్రస్తుతం బాపట్ల ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు.3. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ 2023, ఉచిపెట్ల వెంకటేశ్వర్లు:1987 వ సంవత్సరంలో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. మంగళగిరి ఏపీ ఎస్పీ బెటాలియన్ నందు విధులు నిర్వహించి కన్వర్షన్ పై ఏఆర్ కు బదిలీ అయినారు. ఒంగోలు, బాపట్ల ఏఆర్ విభాగాల్లో విధులు నిర్వహించారు. 37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు అందించిన విశేష సేవలకు గాను 15 రివార్డులు పొందినారు. ప్రస్తుతం బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు.4. హోంగార్డ్ 188, గుద్దంటి జానకి రామయ్య:1983 వ సంవత్సరంలో హోంగార్డు విధులు నిర్వహించేందుకు పోలీస్ శాఖలో చేరినాడు. 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో అంకితభావంతో విధులు నిర్వహించారు. చీరాల వన్ టౌన్, టూ టౌన్ ఈపురుపాలెం, వేటపాలెం పోలీస్ స్టేషన్ లతో పాటు ఎక్సైజ్ శాఖలో కూడా విధులు నిర్వహించారు. ప్రస్తుతం చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ ఈరోజు ఉద్యోగ విరమణ పొందారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ పి.విజయసారధి, వెల్ఫేయిర్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్.ఐ శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది, ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే
# ప్రకియను వేగవంతంగా పూర్తి చేయాలి

◆ ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలి
◆ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, జూన్ 30 నవభూమి** 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం సివిల్ సప్లయిస్, ఉపాధి హామీ పథకం పనులు, జి.ఎస్.డబ్ల్యు,ఎస్, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిఎస్డిటిలు, ఇతర మండల స్థాయి అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను వేగంగా పూర్తి చేయాలని, ఇప్పటివరకు 51 శాతానికి పైగా రేషన్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, వందశాతం రేషన్ పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రేషన్ పంపిణీలో సెట్టూరు మండలం వెనుకబడి ఉందని, వెంటనే పురోగతి చూపించాలన్నారు. ఏపీ సేవా సర్వీసులకు సంబంధించి రేషన్ కార్డులలో మెంబర్ డిలేషన్, కొత్త రేషన్ కార్డులు మంజూరు, రేషన్ కార్డులలో చిరునామా మార్పు, డిజిటల్ సైన్, ఈకేవైసీ, తల్లికి వందనంలో జాయింట్ ఎల్పీఎంలు, చిల్డ్రన్ వితౌట్ బర్త్ సర్టిఫికెట్, సచివాలయం సేవల్లో చలాన్ల జనరేట్ పెండింగ్, ఆధార్ అప్డేట్, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలకు సంబంధించి ఎన్పీసీఐ లింక్, స్కూల్ చిల్డ్రన్ మదర్ ఎన్పిసిఐ యాక్టివేట్, సిటిజన్ ఈకేవైసీ, తదితర అంశాలలో పెండింగ్ పూర్తి చేసి పురోగతి తీసుకురావాలన్నారు.జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పనులను ఎక్కువగా చేపట్టాలని, లేబర్ బడ్జెట్ లో పురోగతి తీసుకురావాలని, ఫారంపాండ్స్, వాటర్ కన్జర్వేషన్ స్ట్రక్చర్స్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే మంజూరైన సిసి రోడ్స్, బీటి రోడ్స్, సిసి డ్రైన్స్, పశువుల తొట్టెలు, తదితర పనులకు సంబంధించి పెండింగ్ లేకుండా కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. డ్రైలాండ్ హార్టికల్చర్ కు సంబంధించిన మంజూరులు తీసుకోవాలన్నారు. లేబర్ బడ్జెట్, లేబర్ టర్న్ అవుట్, వేజ్ సీకర్స్ రిపోర్ట్, ఫారంపాండ్స్ మంజూరు, పల్లె పుష్కరిణి – అమృత్ సరోవర్ పనులు, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, తదితర పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జల్ సంజయ్ జన్ భాగీదరిపై ఎంపీడీవోలు ప్రత్యేక డ్రైవ్ చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడంపై చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి శైలజ, డ్వామా ఎపిడి సుధాకర్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం, జూన్ 30 నవభూమి** వివిధ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించాలని జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లకు తెలియజేయడం జరిగిందని, క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేయని వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రతివారం జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఒక పిజిఆర్ఎస్ అర్జీని వ్యక్తిగతంగా వెళ్లి ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఎస్డీసీలు, ఆర్డీవోలు రోజు ఏం చేస్తున్నారు అనే వివరాలను వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆయా శాఖల హెచ్వోడీలు వారి శాఖల పరిధిలో అర్జీలను తనిఖీ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీతోపాటు ఎంక్వయిరీ రిపోర్ట్, ఎండార్స్మెంట్, గ్రీవెన్స్ వివరాలు అందజేయాలన్నారు. ప్రతి నెల మొదటి వారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాగా పని చేసిన అధికారులను అభినందించాలన్నారు. అర్జీదారులకు అందించే ఎండార్స్మెంట్ లో తేదీతో సహా వివరాలు ఉండాలని, అర్జీదారుల వాట్సాప్ కు ఎండార్స్మెంట్ వెళ్లాలని, ఈ విషయమై కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి యాదృచ్ఛికంగా ఫోన్ చేసి తనిఖీ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో సీఐ రాంబాబు




**బాపట్ల – నవ భూమి :** పట్టణంలోని గడియార స్తంభం దగ్గర సీఐ రాంబాబు, ఎస్సై చంద్రావతిలు సోమవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రావతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కావలిలో థియలాజికల్ గ్రాడ్యుయేషన్

**ట్రూ థియలాజికల్ కళాశాల ఆధ్వర్యంలో కార్యక్రమం**

**కావలి, నెల్లూరు జిల్లా, నవభూమి :** ఆద్యాత్మికంగా విశ్వాసంలో ఎదుగుతూ సంఘములో, సమాజములో నమ్మకమైన వారుగా బతికేందుకు ఆద్యాత్మిక శిక్షణ అవసరమని కళాశాల ఛైర్మన్, డైరెక్టర్ లు రెవరెండ్, విన్సెంట్ కుమార్, సిహెచ్ యేసురత్నం తెలిపారు. ఈ సందర్భంగా బిటిహెచ్, ఎంటిహెచ్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్ట అందిచనున్నట్లు తెలిపారు. జులై ఒకటవ తేది మంగళవారం ఉదయం స్థానిక ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా బెంగళూరు నుండి నాటా ఛైర్మన్ డాక్టర్ రెవరెండ్ ముత్తు కుమార్,ఎల్ఈఎఫ్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ కృపరావు, టిఈఎఫ్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ జయసుందరరావు లు అలాగే అద్యాపకులు, విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

# మత్స్యకార ఉద్యమాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

◆ సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ



**బాపట్ల – నవభూమి :** మత్స్యకార ఉద్యమాలపై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ వామపక్ష పార్టీలు మత్స్య కార్మిక సంఘాలు ఇతర ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.గత 15 రోజులుగా మత్స్యకారులు తమ వృత్తికి అనుగుణంగా సహజసిద్ధంగా ఉన్న సముద్రం ముఖద్వారాన్ని పునరుద్ధరించాలని ఆందోళన చేస్తున్న నేపథ్యంలో గత మంగళవారం జిల్లా కేంద్రంలో ఆందోళన నిర్వహించి కలెక్టర్‌ను కలిసిన సందర్భంలో ఇచ్చిన దానిపై విచారణ కమిటీని కలెక్టర్ నియమించడం జరిగింది. విచారణ పూర్తి కాకుండానే కొందరు న్యూస్ చానల్స్, పత్రిక ప్రతినిధులు ఆక్రమణదారులకు అనుకూలంగా మత్స్యకార ఉద్యమానికి రాజకీయ రంగు పులుముతూ సమస్యను దారి మళ్ళించేందుకు వైసిపి నాయకులే ఈ ఉద్యమాన్ని చేపడుతున్నారని ప్రచారం చేయటాన్ని తప్పు పట్టారు. మత్స్యకారులు ఆ ప్రచారాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ మత్స్యకార ఉద్యమంలో అధికార ప్రతిపక్షాలుగా ఉన్న ప్రధాన రాజకీయ పార్టీలు ఏమీ లేవని మత్స్యకారుల ఉద్యమం ప్రజా సంఘాలు వామపక్షాల ఆధ్వర్యంలో నడుస్తుందన్నారు. వివాదాస్పదమైన భూమిని ఆక్రమించడంలో ఆక్రమణదారులకు అనుకూలంగా వ్యవహరించిన వారిలో కబ్జాదారులుగా ఉన్న వారిలో గతంలో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి వర్గానికి చెందినవారు, ప్రస్తుత ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వర్గీయులు ఉన్నారని ఆరోపించారు. గతంలో వైసిపి కార్యకర్తగా ఉన్నవారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో నరేంద్ర వర్మకు అనుచరుడిగా కొనసాగుతున్నారన్నారు. సమస్యను పక్కదారి పట్టించడం కోసం కొన్ని చానల్స్ కొంతమంది పాత్రికేయులు న్యూస్ చానల్స్ పేపర్లను అడ్డం పెట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మత్సకారుల పక్షాన ఎర్రజెండా అండగా ఉంటుందని సమస్యను పరిష్కరించేంత వరకు పోరాటం చేస్తామన్నారు. సముద్ర స్థలాన్ని ఆక్రమించిన బుర్ల వెంకట్రావు, గల్లా రామచంద్రరావుపై చర్యలు తీసుకోవాలని వామపక్షనాయకులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు,వాడరేవు సర్పంచి ఎరిపల్లి రమణ, మత్స్యకార జేఏసీ నాయకులు సైకం రాజశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్, మత్స్యకార సంఘాల నాయకులు పిక్కి శామ్యూల్ పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.



# ఈ-స్టాంపుల కుట్ర వెనుక టీడీపీ నేత!?

**అనంతపురం-నవభూమి:** అనంతపురం జిల్లాలో సంచలనం రేపిన నకిలీ ఈ-స్టాంపుల కుంభకోణం కొత్త మలుపు తిరిగింది. దీని వెనుక కల్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు, టీడీపీ నేత మారుతి హస్తం ఉందని కల్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ప్రకటించారు. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ముగ్గురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. మరోవైపు దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని అంశాలు వెలుగు చూస్తాయని ఎస్పీ జగదీశ్ మూడు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో కల్యాణదుర్గం డీఎస్పీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కుంభకోణంలో మాజీ ఎమ్మెల్యే తనయుడి పాత్ర ఉందన్నారు. నకిలీ ఈ-స్టాంపుల కుంభకోణం వైసీపీ కుట్ర అని ఇటీవల ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆరోపించారు. కానీ, పోలీసుల దర్యాప్తులో సొంత పార్టీ నేత పాత్ర బయటకు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది. నిందితులతో కలిసి కుట్ర: మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు ఉన్నం మారుతి చౌదరి నకిలీ ఈ-స్టాంపుల కుంభకోణంలో కుట్రకు పాల్పడ్డారని డీఎస్పీ రవిబాబు తెలిపారు. మారుతి తరచూ యర్రప్ప అలియాస్ మీ సేవా బాబు, మరో వ్యక్తి మోహన్ బాబుతో ఫోన్‌లో మాట్లాడారని, డబ్బు ఆశచూపి వారిద్దరినీ లోబరుచుకున్నట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. ఆ ఇద్దరి నుంచి మారుతి పది నకిలీ ఈ-స్టాంపలను తెప్పించుకున్నారని, వీటిలో నాలుగు ఎస్‌ఆర్‌సీ కంపెనీ పేరిట తెప్పించారని తెలిపారు. వాటిని ఎందుకు తెప్పించుకున్నారో తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. నకిలీ ఈ-స్టాంపుల కుంభకోణంలో ఎస్‌ఆర్‌సీ కంపెనీ ప్రమేయం లేదని, వారు పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించారని నిందితుడు మోహన్ బాబు తమ విచారణలో చెప్పినట్టు డీఎస్పీ తెలిపారు.

## కొండలస్వామికి ఘనసన్మానం




**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో యాజలి రైతుల ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్‌లో రఘుకుల తిలక పాట పాడిన కొండల స్వామిని డైరెక్టర్ ఇకుర్తి లక్ష్మీనరసింహ రాజేశ్వరి దంపతులు మెమెంటోను అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.ఆయన మాట్లాడుతూ ఏ ఆటోలో ఎనౌన్స్మెంట్ చూసిన ఆయన గొంతు వినపడుతుందని అదేవిధంగా ఆయన పాడిన పాట రఘుకుల తిలక ఎంతో అభిమానుల హృదయాలలో నిలిచిపోయిందన్నారు.కొండల స్వామిని సన్మానించడం పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ లెమక్,యూరియా ముఠా వర్కర్స్ యూనియన్ కర్లపాలెం ప్రెసిడెంట్ సింహాద్రి శివయ్య,కాటూరి నాగరాజు,రోశయ్య,కాటూరి బాలకృష్ణ,సోములు సింహాద్రి ఎంకన్న,శివయ్య,వెంకటపతి రాజు,భాస్కర్ రాజు,శ్రీనివాసరావు ,మల్లారెడ్డి,తిరుపతిరావు రాజేష్ పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు సీఎం చంద్రబాబు బాసట..రాష్ట్ర ప్రభుత్వమే కొనుకోలు కేంద్రాలు ప్రారంభం

**చివరి ఆకు వరకు పొగాకు కొనుగోళ్లు**

**మంత్రి గొట్టిపాటి రవికుమార్**







**పంగులూరు, జూన్ 30 (నవభూమి)** రాష్ట్రంలో తొలిసారిగా బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేయడం ప్రారంభించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రకటించారు. బాపట్ల జిల్లాలో జె.పంగులూరు, పర్చూరు, ఇంకొల్లు కేంద్రాల్లో మూడు కొత్త పొగాకు కొనుగోలు కేంద్రాలను మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని, వైసీపీ పాలనలో తీవ్రంగా నష్టపోయిన వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో బకాయి అయిన రూ.1700 కోట్లను కౌంటింగ్ తర్వాత వెంటనే చెల్లించారని గుర్తు చేశారు.పొగాకు కొనుగోళ్లకు ఇప్పటికే రూ.270 కోట్లు విడుదల చేశామని తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకును మూడు గ్రేడ్లుగా విభజించి, ఏ గ్రేడ్‌కు క్వింటాలుకు రూ.12,000, బీ గ్రేడుకు రూ.9,000, సీ గ్రేడుకు రూ.6,000 ధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజుకు 20 మంది రైతుల పొగాకును కొనుగోలు చేస్తామని తెలిపారు.మామిడి, కోకో, వరి, మిర్చి రైతులకు కూడా ప్రభుత్వం అనేక ప్రోత్సాహక చర్యలు చేపట్టిందని మంత్రి చెప్పారు. రైతులు నాణ్యతతో పొగాకును గ్రేడింగ్ చేసి విక్రయించాలనీ, వ్యవసాయ అధికారుల సలహాలతో సాగు చేయాలని సూచించారు.

## జిల్లా పరిషత్ సమవేశం నకు పూర్తి సమాచారంతో హాజరు కావాలి



**అమలాపురం . జూన్ 30.(నవభూమి ప్రతినిధి)** జూలై రెండో తేదీ బుధ వారం జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సర్వసభ్య సమావేశానికి ప్రతీ జిల్లా అధికారి పూర్తి సమగ్ర సమాచారంతో హాజరు కావాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి సర్వసభ్య సమావేశం నిర్వహణ పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సమాచారంతో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావే శానికి హాజరై గౌరవ సభ్యులు కోరిన సమా చారాన్ని అందించాల్సిన బాధ్యత ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారుల దేనిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థా యి అధికారులు పాల్గొ న్నారు

# రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో పాలన సాగిస్తోంది

**◆ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారధి**









**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం మానవత్వంతో పాలన సాగిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతుల కొరకు బాపట్ల జిల్లాలో మూడు కొనుగోలు కేంద్రాలను మంత్రి పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలిసి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభించారు. జె పంగులూరు మండలం జె.పంగులూరు గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఒక కేంద్రం ప్రారంభించగా, ఇంకొల్లు మండలం ఇంకొల్లు మార్కెట్ యార్డులో మరొక కేంద్రం ఏర్పాటు చేశారు. పర్చూరు మండలం వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో ఒక కొనుగోలు కేంద్రాన్ని మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. పొగాకు కనుగోలు కేంద్రాల్లో ప్రారంభమైన వేలాన్ని పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులంతా ధైర్యంగా ఉండాలని మంత్రులు వారికి భరోసా కల్పించారు. రైతులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ వారి పక్షాన నిలిచి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పట్టాలు ఎక్కించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పండిరచాలని రైతులపై ఒత్తిడి చేసిన కంపెనీలు పంట చేతికి రాగానే చేతులెత్తేశారన్నారు. ఇబ్బందుల్లో ఉన్న రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. పొగాకు సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వమే కొనుగోలు చేసేలా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కృషి చేశారన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు పంటను కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అనుకూలమైన వాతావరణంలో పాలన సాగిస్తుందని వివరించారు. ప్రభుత్వం ఉద్దేశించినట్లు రైతులకు మేలు జరిగేలా అధికారులు వడివడిగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయాలు చాలా బాగున్నాయని ఆయన కితాబిచ్చారు. మరోసారి నష్టానికి గురిగాకుండా సాంకేతికతను అందిపించుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. రైతులకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం అందుబాటులోనే ఉందని ఆయన చెప్పారు. రూ.1637 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందన్నారు. రూ.13,800 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు చేసిందన్నారు. మంచి పాలనలో పెట్టుబడి పెట్టడానికి వివిధ కంపెనీలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే పంటల సాగు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పారదర్శకంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నారు. రైతుల నుంచి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేయడానికి దుద్దుకూరు, భీమవరం, ఇంకొల్లులో మరో మూడు కొనుగోలు కేంద్రాలు కొత్తగా ప్రారంభిస్తామని చెప్పారు. రైతుల ఇబ్బందులను తొలగించడానికే బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. మార్టూరు, కొరిశపాడు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించగానే ఆమోదం తెలిపారన్నారు. పొగాకు కొనుగోలు చేయడానికి రూ.270కోట్లను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రైతుల నుంచి ప్రతి ఆకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. బ్లాక్ బర్లీ పొగాకును మూడు గ్రేడ్ లుగా విభజించి, ఏ-గ్రేడ్ రకం పొగాకు క్వింటాకు రూ.12,000ధర నిర్ణయించిందన్నారు. బి-గ్రేడ్ రకం పొగాకు రూ.9,000లు, సి-గ్రేడ్ రకం క్వింటా పొగాకు రూ.6,000లు ధరను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రతిరోజు ఒక కొనుగోలు కేంద్రంలో 20 మంది రైతులు నుంచి బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేసిందన్నారు. మార్క్ ఫెడ్ నిబంధనలను అనుసరించాలని ఆయన సూచించారు. రైతుల ఇబ్బందులను గుర్తించి ధాన్యం, కోకో, మామిడి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలిచిందన్నారు. వచ్చే సంవత్సరం ప్రభుత్వం అనుమతి లేకుండా బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయరాదన్నారు. ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేయాలన్నారు. రైతులు మరోసారి మోసపోవద్దని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయంతోనే పొగాకు రైతులు సమస్యల నుంచి గట్టెక్కుతున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలన్నారు. కంపెనీల మాటలు విని రైతులు మోసపోవద్దన్నారు. గతేడాది బ్లాక్ బర్లీ పొగాకు మంచి ధర రాగానే నిరుద్యోగుల సైతం విస్తారంగా 65 వేల ఎకరాల్లో పంటలుసాగు చేశారన్నారు. అనుమతి కంటే అత్యధికంగా పంటల సాగు చేయడం, అంతర్జాతీయ మార్కెట్ లో ధరలు తగ్గడంతోనే సమస్య వచ్చిందన్నారు. రైతుల సమస్యకు పరిష్కారం చూపుతూ రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు ప్రారంభించిందన్నారు. బాపట్ల జిల్లా 12 మండలాల్లో పంటల సాగు చేయగా వాటిని కొనుగోలు చేయడానికి 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చిట్టచివరి రైతు నుంచి పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పుడు వరకు 342 మంది రైతుల నుంచి రూ.మూడు కోట్ల విలువైన 342 టన్నులు బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేసినట్లు వివరించారు. వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమా అవుతాయన్నారు. ప్రతిరోజు 30 టన్నులు పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీఎం యాప్ లో నమోదు చేసుకున్న వారు, వారికి కేటాయించిన తేదీల్లోనే పొగాకు కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. రైతుల పక్షాన బాధ్యతతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేయడం సాహసోపేతమైన నిర్ణయం అని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, కొనుగోలుకు రంగ ప్రవేశం చేసిందన్నారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాలలోకి డబ్బులు వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విదేశీ మారక ద్రవ్యం అత్యధికంగా కల్పించిన బ్లాక్ బర్లీ పొగాకు రైతులు ఇప్పుడు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఈ పంటపై ప్రభుత్వం నియంత్రణ లేకపోవడంతోనే సమస్య ఏర్పడిరదన్నారు. పారదర్శకంగా పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. 20 శాతానికి మించి తేమ ఉండరాదన్నారు. ప్రతిరోజు 3000 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతుల నుంచి పూర్తిగా పొగాకు కొనుగోలు ముగిసే వరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని, రైతులెవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్‌ని బలహీన పరచాలని చూస్తే

# ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతాం



**అనంతపురం జూన్30 నవభూమి** వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని నేడు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యోగేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైస్సార్సీపీ పంచాయత్ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ దేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థని ఇంత బలహీన పరచిన ప్రభుత్వాలు ఎక్కడ లేవని కూలీలకు చెందాల్సిన ఉపాధి హామీ నిధులని సైతం టీడీపీ నేతలు దోచుకుంటున్నారని, కేంద్రం విడుదల చేసిన 15 వ ఫైనాన్స్ నిధులని కూడా దారి మళ్ళించిన చరిత్ర ఈ కూటమి ప్రభుత్వానికి చెందుతుందని సర్పంచ్లని ప్రభుత్వ ఉద్యోగులుగా చూపి వారి పిల్లలకి చెందాల్సిన తల్లికి వందనం పథకంకి సంబంధించి డబ్బులని కూడా వాడుకొన్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులపై విచారణ జరిపించాలని సర్పంచ్ల కి తల్లికి వందనం పథకంని వెంటనే అమలు చేయాలని గాలిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకి తక్షణమే పోస్టు ఇచ్చి జీతాలు జమ చేయాలని తదితర డిమాండ్లని కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బసవ రాజు,బండి కిరణ్, సంయుక్త కార్యదర్శులు సీవీ రంగా రెడ్డి,సాదిక్ వలి నియోజకవర్గ అధ్యక్షులు మూలి లోకనాథ్ రెడ్డి,విజయ కుమార్,తిప్పే స్వామి ,తిక్కస్వామి, సుధాకర్, యోగేష్ రెడ్డి,చిన్న రంగా రెడ్డి జడ్పీటీసీ జె. చంద్ర కుమార్,ఈశ్వరయ్య, నాయకులు కుమెత్త చంద్రశేఖర్ రెడ్డి,రుద్రనంద యాదవ్, రవి కుమార్, ప్రసాద్ గౌడ్, రమేష్, అంజి యాదవ్, బండి పవన్, గోవిందా రెడ్డి,ఎర్రిస్వామి, అది నారాయణ,పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్లు, ఎంపీపీలు, వైస్సార్సీపీ పంచాయత్ విభాగం నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు

**◆ కలెక్టర్ మహేష్ కుమార్**






**అమలాపురం . జూన్ 30.(నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై పటిష్ట నిఘా విజిలెన్స్ కొనసాగు తుందని, నదీ గర్భంలో అక్రమ ఇసుక తవ్వకాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు గై కొంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పర్యావరణ నిబంధన మేరకు జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిలిపివేసి ప్రతి నియోజకవర్గంలో ఇసుక నిల్వ కేంద్రాల ద్వారా ఏ అవసరానికైనా ఇసుకను తరలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నదీ గర్భంలో ఇసుక తవ్వకాలు నిర్వహించ కుండా గత మే 31వ తేదీ నుండి ఇసుక రీచుల కు వెళ్లే మార్గాలకు ట్రించు లు త్రవ్వడం జరిగిందని జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు ఈ నిషేధం అమలవు తుందని ఆయన స్పష్టం చేశారు. కపిలేశ్వరపురం తాత పూడి లలో ఇసుక త్రవ్వకాలకు ఇచ్చిన అనుమతులు కంటే ఎక్కువ పరిమాణంలో ఇసుక రీచులలో తవ్వకాలు అక్రమం గా నిర్వహిస్తున్నారా అనే కోణంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నేతృత్వంలోని రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించి బిల్లులు జనరేట్, ఇసుక విక్రయాల రికార్డులను పరిశీలించారు నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ నిషేధిత సమయంలో నిర్వహించరాదని ఆయన పునరుద్ఘాటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడు తూ పర్యావరణ నిబంధనల అతిక్రమించరాదన్నారు. భవన, సీసీ రోడ్ల నిర్మాణ రంగాల అవసరాలకు ఇసుక నిల్వ కేంద్రాల నుండి మాత్ర మే ఇసుకను సరఫరా చేస్తా రని ఆమె స్పష్టం చేశారు. జిల్లాలోని ఇసుక రీచ్ లు వద్ద భూగర్భ గనుల శాఖ పటిష్ట నిఘాతో నిషేధపు ఆజ్ఞలు అమలు చేస్తోందని తెలిపారు. నదీ గర్భంలో ఇసుక తవ్వ కాలు నిషేధిత సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు ఇసుక నిల్వలను చేయడం జరిగిందని ఏ అవసరానికైనా నిల్వ కేంద్రం నుంచి ఇసుకను సరఫరా చేస్తారన్నారు. నదీ గర్భంలో ఇసుక రీచులకు గతంలో ఉన్న రహదారులకు అడ్డంగా ట్రించులు త్రవ్వ వడంతోపాటుగా నదీ గర్భంలోకి వెళ్లే మార్గాలను ధ్వంసం చేయడం జరిగిందని ఆమె తెలిపారు ఈ తనిఖీ కార్య క్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాల కులు ఎల్. వంశీధర్ రెడ్డి ఆర్డీవో డి అఖిల, తాహ సిల్దార్ డి శ్రీనివాస్, రీజనల్ విజిలెన్స్ స్క్వాడ్ ఏలూరు ఏ జి కిషోర్ బాబు రాయల్టీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ. డెంగ్యూ మాసఉత్సవం




**అమలాపురం. జూన్30.(నవభూమి ప్రతినిధి.)** ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ. కమీషనర్ ఆదేశాల మేరకు జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జాతీయ డెంగ్యూ మాస్ ఉత్సవం జూలై 1 నుండి నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర తెలిపారు సోమవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ముందుగా ప్రచార గోడ పత్రిక ఆయన ఆవిష్కరించి. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మూలంగా తీవ్రమైన జ్వరం ఎక్కువ తలనొప్పి కీలు కండరాలను వణుకు బలహీనత అలసట వస్తాయన్నారు చర్మంపై ఎర్రటి దద్దుర్లు వచ్చే అవకాశం ఉందని డెంగ్యూ వ్యాధి నీ రక్త పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చునన్నారు నిల్వ ఉన్న నీటిని గుర్తించి పరిశుభ్రత పాటించాలని నీటినిలవలపై మూతలు పెట్టాలని ఇంటిలో ఇంటి చుట్టుపక్కల ఆవరణలో వారంపై పడిన నిల్వ ఉన్న నీటిని గుర్తించి వాటిని తొలగించాలని చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటిలో ఉన్న నీటి తొట్లపై ట్యాంకులపై న సంపుల మీద మోతల అమర్చడం వంటి జాగ్రత్తలు పాటించాలని డెంగ్యూ వ్యాధి పై అవగాహన పెంపొందించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని సమీప ప్రభుత్వం ఆరోగ్య కేంద్రానికి చికిత్స కొరకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఎస్ డాక్టర్ కార్తీక్. ప్రాంతీయ ఆసుపత్రి సూపర్డెంట్ కే శంకర్రావు. అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వరలక్ష్మి. మలేరియా అధికారి అండ్ వెంకటేశ్వరరావు .ఆసుపత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘ విద్రోహశక్తులను ప్రోత్సహిస్తున్న వైసీపీ



**పంగులూరు-నవభూమి:** అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తుంటే వైసీపీ సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహిస్తూ విధ్వంసం సృష్టించేందుకు తెగించిందని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. బాపట్ల జిల్లా పంగులూరు మార్కెట్ యార్డ్‌లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'రైతుల పరామర్శ పేరుతో జగన్ చేపడుతున్న యాత్రలు విధ్వంసకరంగా ఉన్నాయి. పెట్టుబడులు పెట్టే వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు వైసీపీ భూతాన్ని తిరిగి రానీయమని గట్టిగా చెప్పాల్సిన పరిస్థితి తలెత్తింది' అని అన్నారు. పొగాకు రైతులను ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ వెంకట మురళి పాల్గొన్నారు.